క్లుప్తంగా

ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలి

గార్ల: గత ప్రభుత్వ హయాంలో లాటరీ పద్ధతి ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే ట్రైకార్ రుణాలు మంజూరు చేయాలని బీఎస్పీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షుడు అజ్మీరా వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం గార్లకు విచ్చేసిన ఎమ్మెల్యే కనకయ్యకు ట్రైకార్ రుణాల మంజూరుపై ఆయన వినతిపత్రం అందజేశారు. ప్రస్తుత ప్రభుత్వంలోనైనా ట్రైకార్ రుణాలను ఎంపికైన లబ్ధిదారులకు ఇప్పించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

నాయీబ్రాహ్మణ సంఘం పట్టణ కమిటీ ఎన్నిక

బయ్యారం: నాయీబ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడిగా దాసరి యాకయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం బయ్యారంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది. ప్రధానకార్యదర్శిగా ఎం.శ్రీను, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వర్లు, ప్రచారకార్యదర్శిగా నరేష్, కోశాధికారిగా దాసరి చిన్నసతీష్, సభ్యులుగా పెద్దసతీష్‌లను ఎన్నుకున్నారు.

పేదల సంక్షేమానికి కృషి

మరిపెడ రూరల్ : పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు బుర్ర నవీన్ అన్నారు. శుక్రవారం మండలంలోని వీరారం గ్రామానికి చెందిన పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరు కాగా, లబ్ధిదారులకు అందజేశారు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొమురయ్య, చిన్ని, వెంకన్న, నరేష్, సైదులు, లింగమల్లు, పీరయ్య, లింగయ్య పాల్గొన్నారు.

గానకోకిల అవార్డు అందుకున్న ప్రవీణ్‌కుమార్

మహబూబాబాద్ రూరల్ : మండలంలోని రెడ్యాలకు చెందిన టీఎస్ఎస్ కళాకారుడు దేశెట్టి ప్రవీణ్ కుమార్ ఉత్తమ రచయిత, గాయకుడిగా గానకోకిల అవార్డు పొందాడు. కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఉత్తర తెలంగాణ పీపుల్స్ మూమెంట్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉత్తమ కళాకారులకు అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు. మాజీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి చేతుల మీదుగా ప్రవీణ్ అవార్డు స్వీకరించాడు.

బోనస్‌ను ఖాతాల్లో జమచేయాలి



బయ్యారం : కొనుగోలు చేసిన ధాన్యం డబ్బులతో పాటు ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమచేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పొమ్మయ్య, బాబన్న డిమాండ్ చేశారు. మండలంలోని గంధంపల్లి-కొత్తపేటలో శుక్రవారం కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సన్నధాన్యంకు క్వింటాకు రూ.3300 చెల్లించాలన్నారు.కార్యక్రమంలో నాయకులు వెంకన్న, బాలయ్య, చిట్టిబాబు, గణేష్, రమణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

108లో మహిళ ప్రసవం

కేసముద్రం : పురిటినొప్పుల నొప్పులతో బాధపడుతున్న ఓ గర్భిణీని 108 వాహనంలో తరలిస్తుండగా మార్గమధ్యలో ప్రసవించిన సంఘటన మండలంలోని కల్వల గ్రామ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. మండలంలోని క్యాంపు తండా జీపీ శివారు వనాలకుంటతండాకు చెందిన ధరావత్ కవితకు పురిటినొప్పులు రావడంతో 108కి సమాచారం అందించారు. 108లో ఆమెను మానుకోట జిల్లా ఆస్పత్రికి తరలిస్తుండగా కల్వల దాటాక రోడ్డు పక్కకు వాహనాన్ని ఆపి, డెలివరీ చేయగా ఆడపిల్లకు ఆ తల్లి జన్మనిచ్చింది. ఈఎంటీ రఘు, పైలట్ నవీన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

గోదాదేవికి పూజలు

గార్ల : ధనుర్మాసోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో శుక్రవారం గోదాదేవి అమ్మవారికి కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోదాదేవికి పట్టువస్త్రాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి మంగళ వాయిద్యాలతో దేవాలయంలోని మండపానికి వేంచింపు జేసి ఆలయ పూజారి కాండూరి లక్ష్మీనారాయణచార్యులు వేద మంత్రోచ్ఛరణల మధ్య కుంకుమపూజను నిర్వహించారు. గోదాదేవికి పట్టువస్త్రాలను కర్లకోట వెంకటేశ్వర్లు దంపతులు సమర్పించగా, భక్తులకు పులిహోర ప్రసాదాన్ని చందా నగేష్ దంపతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

కురవి : ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు వస్తాయని సీరోలు ఏఓ చాయారాజ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కాంపల్లిలోని కొప్పుల ఉమకు చెందిన ఆయిల్‌పామ్ తోటలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఆమె మాట్లాడు తూ రైతులకు ఎలాంటి నష్టం లేకుండా లాభాలు వచ్చే పంట ఒక్క ఆయిల్‌పామ్ మాత్రమేనన్నారు.

ఇసుక అక్రమ రవాణా

- అధికారుల హెచ్చరికలు బేఖాతర్



తరలించడానికి సిద్ధంగా ఉన్న ఇసుకలోడ్ ట్రాక్టర్

మరిపెడ రూరల్: మండలంలోని ఆకేరు పరిధిలోని బాల్నిధర్మారం, ఉల్లెపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోని ఆకేరు వాగు నుంచి ఇసుకను ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా ఇసుక రవాణా కొనసాగుతూనే ఉంది. ఆకేరు పరివాహక ప్రాంతంలోని గ్రామాలు, తండాల్లోని కొందరు ట్రాక్టర్ యజమానులు వాగులో నుంచి ఇసుక తరలిస్తున్నారు. అదేవిధంగా రహస్య ప్రదేశాల్లో డంప్ చేసిన ఇసుకను అదును చూసి తరలిస్తున్నారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని తహసీల్దార్, పోలీసులు ఇటీవల తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ కొందరు అధికారులు హెచ్చరికలను బేఖాతర్ చేస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. తెల్లవారుజామునే సదరు గ్రామాల నుంచి ఇసుక అక్రమ రవాణా ఆగడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నిర్మాణాలు చేపట్టే వారికి ఎంతైతే ఇసుక అవసరమే అందుకు సంబంధిత అధికారులు అనుమతులు ఇస్తారన్నారు. ఇసుక దళారుల వద్ద అధిక ధరలకు కొనుగోలు చేసుకుని నష్టపోవద్దని అధికారులు చెబుతున్నారు.

అసమానతలు లేని సమాజానికి సీపీఐ పోరు

- పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి



సీపీఐ ఆవిర్భావ సభలో పాల్గొన్న నాయకులు

కురవి: అసమానతలు లేని సమాజం కోసం వందేళ్ల నుంచి సీపీఐ పోరాటాలు చేస్తుందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. పార్టీ ఆఫీసు నుంచి గుడి సెంటర్‌లోని కార్మికుల విగ్రహాల వరకు ర్యాలీగా వచ్చి కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ 99 ఏళ్లు పూర్తి చేసుకుని వందో సంవత్సరంలోకి అడుగుపెట్టిందన్నారు. స్వాతంత్ర్య పోరాటం నుంచి మొదలు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం వరకు లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచడం జరిగిందన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రాజన్న, నాయకులు నాగేశ్వర్‌రావు, సమ్మయ్య, రమేష్, వెంకన్న, సారయ్య, ఉప్పలయ్య, నాగమణి, మల్లమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పంబారట్టు పూజలు

కేసముద్రం: కేసముద్రం విలేజ్‌లోని పెద్దచెరువు వద్ద అయ్యప్పస్వామి పంబారట్టు పూజలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మండల పూజ ముగింపు ఉత్సవాల్లో కేసముద్రం స్టేషన్‌లోని ధర్మశాస్త దేవాలయం నుంచి అయ్యప్పస్వామి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ఊరేగింపుగా పెద్దచెరువు వరకు తీసుకెళ్లారు. అనంతరం త్సవవిగ్రహానికి అయ్యప్ప ఆలయ ప్రధాన తాంత్రివర్యులు శ్రీవిష్ణునారాయణ పొట్టి అభిషేకాలు(జలక్రీడలు) నిర్వహించగా, భక్తులు కన్నుల పండువగా తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, అన్నదాన సేవా సొసైటీ అధ్యక్షుడు వోలం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి పోలెపల్లి యాకుబ్‌రెడ్డి, కోశాధికారి బోగోజు నాగేశ్వరాచారి భక్తులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

- తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్



రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ కృష్ణ కిశోర్

చిన్నగూడూరు : శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు కృషి చేయాలని తొర్రూరు డీఎస్పీ కృష్ణకిశోర్ అన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని చిన్నగూడూరు పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఆయన వెంట మరిపెడ సీఐ రాజ్‌కుమార్, ఎస్సై ఝాన్సీ, సిబ్బంది ఉన్నారు.

క్వారీ గుంతలో యువకుడి మృతదేహం లభ్యం

- మృతుడి కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు రూరల్ : ప్రమాదవశాత్తు క్వారీ గుంతలో పడిన ఓ యువకుడి మృతదేహం శుక్రవారం లభించింది. ఎస్సై ఉపేందర్ కథనం ప్రకారం.. మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన కడెం హరీష్(18) గ్రామశివారులో ఉన్న క్వారీ వద్దకు ఈనెల 26న వెళ్లి స్నానం చేసే యత్నం చేస్తుండగా ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడిపోవడంతో ఊపిరాడక అందులోనే మునిగిపోయాడు. దీంతో అతని ఆచూకీ కోసం క్వారీ గుంతలో వెతకగా శుక్రవారం హరీష్ మృతదేహం లభించింది. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం తొర్రూరు ఏరియా ఆస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి, మృతుడి తల్లిదండ్రులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మాజీ జెడ్పీటీసీ మంగళపెల్లి శ్రీవాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి అంజయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ సర్పంచ్ కడెం యాకయ్య, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ శ్రీనివాస్‌రావు, తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి



మహబూబాబాద్ : గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న మాజీ సర్పంచ్‌లు

మహబూబాబాద్: మాజీ సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను తక్షణమే ప్రభుత్వం విడుదల చేయాలని సర్పంచ్‌ల ఫోరం మాజీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బి.లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గాంధీపార్క్‌లోని గాంధీవిగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలిపారు. సాయిలు, వెంకట్‌రెడ్డి, గణేష్, నరేశ్, శారద, గుటయ్య, రెడ్యా, బాలు, చందర్ పాల్గొన్నారు.

గాంధీ విగ్రహానికి వినతి

కేసముద్రం : తమ పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలంటూ శుక్రవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి మాజీ సర్పంచ్‌లు వినతి పత్రాన్ని అందజేస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు ఎన్నమాల ప్రభాకర్, హుస్సేన్ నాయక్, రాజు, రవీందర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

జీపీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



గార్ల: సమ్మె శిబిరం వద్ద ఎమ్మెల్యే కనకయ్యకు వినతిపత్రం అందజేస్తున్న జీపీ కార్మికులు

నెల్లికుదురు/గార్ల/ డోర్నకల్/ మరిపెడ/ కేసముద్రం : చాలీచాలని వేతనంతో జీవితాన్ని వెల్లదీస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారికి న్యాయం చేయాలని సీపీఎం నాయకులు, గ్రామపంచాయతీ కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయా ఎంపీడీఓ కార్యాలయాల ఎదుట మెరుపుసమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సిబ్బంది భిక్షాటన చేసి వంటవార్పుతో నిరసన తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో సీపీఎం మండల నాయకులు, ఆయా గ్రామపంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధానికి ఘన నివాళి

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశ ప్రజలకు తీరని లోటని పలువురు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పలువురు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ మృతితో దేశం ఓ విశిష్ట వ్యక్తిని కోల్పోయిందని, ఆర్థిక వ్యవస్థను సంస్కరించడంలో కీలకపాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు బిల్లును ఉభయ సభల్లో ప్రవేశపెట్టి ఆమోదింపచేసిన ఘనత మన్మోహన్ సింగ్ కే దక్కిందని అన్నారు. దేశ రాజకీయాల్లో మచ్చలేని మనిషిగా చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



దంతాలపల్లిలో..



మహబూబాబాద్ రూరల్ : మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్



గార్ల : సంతాప సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య



నెహ్రూసెంటర్ : మన్మోహన్‌సింగ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు



పెద్దవంగరలో..



గూడూరులో : మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఏఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్



తొర్రూరులో..



నెల్లికుదురు : నివాళులర్పిస్తున్న నాయకులు



డోర్నకల్ : సెయింట్ ఆగ్నేస్ పాఠశాలలో..



నర్సింహులపేటలో :



చిన్నగూడూరులో..



కేసముద్రంలో..

సంక్షిప్త సమాచారం

పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

చిన్నగూడూరు: పురుగుల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మేఘ్యాతండా జీపీ పరిధిలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మేఘ్యాతండాకు చెందిన బాదావత్ మల్లేశ్వర్(46) కుటుంబ కలహాలతో శుక్రవారం ఉదయం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు..

గూడూరు: మండల కేంద్రంలో రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందిన సంఘటన తహసీల్దార్ కార్యాలయ సమీపంలో శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని బ్రాహ్మణపల్లికి చెందిన బొడ్డుపల్లి లింగయ్య (45) గూడూరుకు పని నిమిత్తం వచ్చి వెళ్తున్నాడు. మహబూబాబాద్ వైపు ఎన్‌హెచ్‌పై వెళ్తుండగా ఎదురుగా వచ్చిన మరో బైక్ ఢీకొట్టింది. దీంతో కిందపడిన లింగయ్య తలకు తీవ్రగాయమైంది. స్థానిక సీహెచ్‌సీకి తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మానుకోట ఏరియా ఆసుపత్రికి తరలించారు. రాత్రి చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ సంఘటనలో మరో వాహనదారుడికి గాయాలైన ట్లు తెలిపారు. మృతుడికి భార్య సునిత, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గిరిధర్‌రెడ్డి తెలిపారు.

సబ్‌సెంటర్ నిర్మాణ పనులు ప్రారంభం

డోర్నకల్: స్థానిక శాంతినగర్‌లో చాలా రోజులుగా నిలిచిన సబ్‌సెంటర్ భవన నిర్మాణ పనులు శుక్రవారం పునఃప్రారంభమయ్యాయి. రూ.20 లక్షల నేషనల్ హెల్త్ మిషన్ నిధులతో చేపట్టిన పనులకు అప్పటి ఎమ్మెల్యే రెడ్యానాయక్ 2023 ఆగస్టు 23న శంకుస్థాపన చేశారు. కొంతమేర పనులు కొనసాగిన తర్వాత బిల్లులు రావడం లేదంటూ పనులు నిలిపివేశారు.దీనిపై స్పందించిన ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచంద్రునాయక్ చొరవ చూపడంతో శుక్రవారం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న మాట్లాడుతూ పనుల ప్రారంభానికి చొరవ చూపిన డాక్టర్ రాంచంద్రునాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హరికృష్ణ, లాలూనాయక్, ఎస్ వెంకటేశ్వర్లు, శంకర్, తారాచంద్, ఖాదర్‌బాబా పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కేసముద్రం: మండలంలోని మహమూద్‌పట్నం లోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల, కళాశాలలో ఖాళీలైన బాటనీ, కెమిస్ట్రి సబ్జెక్ట్‌లను బోధించేందుకు అనుభవజ్ఞులైన అభ్యర్థులు ఈనెల 30, 31వ తేదీల్లో దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ సోమలక్ష్మీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో కేజీబీవీలో సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

నెహ్రూసెంటర్: విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న డయాలసిస్ సెంటర్‌కు సంబంధించిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను పరిశీలించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీరన్న సన్నిధిలో వేలం

కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయంలో శుక్రవారం కొబ్బరి ముక్కలు పోగుచేసుకునే లైసెన్స్, భక్తులు సమర్పించిన తలనీలాలు పోగు చేసుకునే లైసెన్స్, తూర్పు రాజగోపురం పక్కన ఖాళీ స్థలంలో దుకాణానికి వేలం నిర్వహించారు. దేవాదాయ ధర్మదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సమత సమక్షంలో ఆలయ ఈఓ సత్యనారాయణ, ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు శ్రీనివాస్, గణేష్, జనార్దన్‌రెడ్డి, భిక్షపతి సమక్షంలో వేలం పాటలను నిర్వహించారు. తలనీలాల వేలంపాటలో నలుగురు పాల్గొనగా రూ.15 లక్షలకు నవీన్ సీల్డ్ టెండర్‌లో పొందుపరిచారు. ఇది గత ఏడాది కంటే తక్కువగా ఉన్నందున పాటను నిలిపివేశారు. అలాగే కొబ్బరి ముక్కలను పోగుచేసుకునేందుకు నిర్వహించిన పాటలో ఎస్.సిద్ధార్థ రూ.19.20 లక్షలకు దక్కించుకున్నారు. రాజగోపురానికి పక్కన ఉన్న ఖాళీ స్థలానికి ఒక్కరే టెండర్ తీసుకోవడంతో వేలం పాటను వాయిదా వేసినట్లు ఈఓ సత్యనారాయణ తెలిపారు.

సీతారామ ఫేజ్ వన్ ప్రాజెక్ట్ కాల్వను నిర్మించాలి

గార్ల: సీతారామ ఫేజ్ వన్ ప్రాజెక్ట్ నిర్మాణం వెంటనే చేపట్టాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్‌రావు డిమాండ్ చేశారు. శుక్రవారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీతారామ ఫేజ్ వన్ కాల్వను గత బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉల్లఘించి నిర్మాణాన్ని చేపట్టక పోవడంతో ఇల్లందు నియోజకవర్గానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ఈ నిర్మాణం పూర్తయితే ఇల్లందు నియోజకవర్గంలోని 5 మండలాలకు సాగునీరు, తాగునీరు పుష్కలంగా అందుతుందన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య సీతారామ ప్రాజెక్ట్ ఫేజ్‌వన్ కాల్వ నిర్మాణం గురించి మాట్లాడక పోవడం బాధాకరమన్నారు. టీజేఎస్ రాష్ట్ర నాయకుడు గిన్నారపు మురళి, రవీంద్రనాయక్, సతీష్‌కుమార్, ఎడ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే చర్యలు



గూడూరు: మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ బాబూరావు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం డ్రంకెన్‌డ్రైవ్ పరీక్షలు చేశారు. అనంతరం కార్లు, ఇతర వాహనాలను తనిఖీ చేశారు. వాహన కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర కాగితాలు అన్ని కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై గిరిధర్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు న్యూడెమోక్రసీ పార్టీల విలీనసభ



మహబూబాబాద్ రూరల్ : పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దేవేందర్, పాపయ్య



నెల్లికుదురులో..



తొర్రూరులో..

మహబూబాబాద్ రూరల్/గూడూరు/తొర్రూరు, నెల్లికుదురు/గార్ల: సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రెండు పార్టీల విలీన సభ ఈ నెల 28న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతుందని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను మహబూబాబాద్, గూడూరు, తొర్రూరు, నెల్లికుదురు, గార్ల మండలాల్లో పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించి మాట్లాడారు. శనివారం జరిగే సభకు రెండు పార్టీల కార్యకర్తలునాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పలువురు పిలుపునిచ్చారు.

ఏఐసీటీయూ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



కేసముద్రం: మండల కేంద్రంలో జనవరి 5న నిర్వహించనున్న ఏఐసీటీయూ జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలంటూ శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఇన్‌చార్జ్ గోనె కుమారస్వామి, జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికవర్గం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల వెంకన్న, వీరస్వామి, రాజు, వీరన్న, కరుణాకర్, లక్ష్మణ్, ఈసు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.